కమనీయం.. శివపార్వతుల కల్యాణం

- ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

గాగిళ్లాపూర్ శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 3: మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ శివాలయంలో ధ్వజస్తంభ, నాగసుబ్రహ్మణ్యస్వామిమూర్తుల ప్రతిష్ఠాపన ఏడో వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున శివాలయంలో రుద్రాభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు తాటికొండ ఆగాచారి వైదిక నిర్వహణలో విఠల్, అజయ్ ఆధ్వర్యంలో రుద్రహోమం, సుదర్శనయాగం, నవగ్రహ హోమం జరిపించారు. శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం చేశారు.

శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రతిష్ఠాపన ఉత్సవాలకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఏటా ప్రతిష్ఠాపనోత్సవాలను గ్రామస్తులు సమిష్టిగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గ్రామస్తులు, సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణీచంద్రమౌళి, సొసైటీ సీఈవో బోయిని శ్రీధర్, సొసైటీ డైరెక్టర్ మేక మల్లేశం, నాయకులు నాచగోని వెంకట్‌గౌడ్, చొప్పరి సాగర్, దామెర మల్లేశం, సుందరగిరి యాదగిరి, మేక ఉమామహేశ్వర్, పుప్పాల బాలస్వామి, ఇట్టమైన కనకయ్య, ఏలూరి బాలకృష్ణ పాల్గొన్నారు.

నాణ్యమైన నిత్యావసర సరుకులు వాడాలి

- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

హుస్నాబాద్, మార్చి 3: ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థుల భోజనంలో వాడే నిత్యావసర సరుకులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని, నాసిరకం సరుకులు ఉపయోగించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల విద్యాలయాన్ని ఆమె సందర్శించారు. గురుకులంలో వినియోగిస్తున్న నిత్యావసర సరుకులు, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం, విద్యాబోధనపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకులాల్లో కాలం చెల్లిన సరుకులు వినియోగిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నందున వార్డెన్లు, అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాసిరకం సరుకులు సరఫరా అయితే వెంటనే జిల్లా అధికారులకు తెలియజేయాలన్నారు. సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. పలు సబ్జెక్టులపై విద్యార్థినులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, గిరిజన సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకులంలో సరుకులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

రాజీయే రాజమార్గం

మాట్లాడుతున్న స్వాతిరెడ్డి

సిద్దిపేట టౌన్, మార్చి 3: రాజీయే రాజమార్గమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి స్వాతిరెడ్డి సూచించారు. ఈనెల 8న జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కాని సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి చక్కని వేదిక లోక్ అదాలత్ అన్నారు. లోక్ అదాలత్‌లో భార్యాభర్తల కేసులు మినహాయించి మిగతా అన్ని కేసులను రాజీ కుదుర్చుకొని పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడే కేసులకు పూర్తి చట్టబద్ధత ఉంటుందన్నారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామదేవతలకు బోనాలు

గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకునేందుకు బోనాలతో వెళ్తున్న మహిళలు

బెజ్జంకి, మార్చి 3: మండల కేంద్రంలోని పోచమ్మ, ఎల్లమ్మ దేవతలకు మొదటి వార్షికోత్సవం సందర్భంగా సోమవారం గ్రామస్తులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా నెత్తిన బోనాలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు హర్యానా గవర్నర్ రాక

చేర్యాల, మార్చి 3: కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి మంగళవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కొమురవెల్లికి రానున్నారు. ఉదయం 10:30 గంటలకు గవర్నర్ కొమురవెల్లి మల్లన్న ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు.12గంటలకు కొండపోచమ్మ ఆలయానికి చేరుకుని అక్కడ నిర్వహించే పూజా కార్యక్రమాల్లో గవర్నర్ పాల్గొననున్నారు.

మందుబాబులకు జరిమానా

చేర్యాల, మార్చి 3 : తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి రూ.3వేలు, ముగ్గురికి రూ. 2వేలు, 39 మందికి రూ.1000 చొప్పున చేర్యాల కోర్టు ఇన్‌చార్జి జడ్జి ఎ.కృష్ణతేజ జరిమానా విధించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తాగి వాహనాలు నడపడం నేరమని, అలాంటి వ్యక్తులకు కఠిన శిక్షలు ఉంటాయన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు.మోటార్ సైకిళ్లు నడిపేవారు తప్పకుండా హెల్మెట్, త్రీ, ఫోర్ విల్లర్ నడిపేవారు సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని పోలీసులకు సహకరించాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పోసాన్‌పల్లిలో మృతుడి కుటుంబీకులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి, మార్చి 3 : మండలంలోని పోసాన్‌పల్లికి చెందిన చాకలి మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మృతిచెండాడు. మృతుడి కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించడంతో పాటు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి కీర్తనాకిషన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బొంగు రాజేందర్‌రెడ్డి, శివగారి అంజయ్య, మాజీ సర్పంచ్ బూర్గు వెంకటేశ్‌గౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే..

మండలంలోని ఐనాపూర్‌లో బీరప్ప కల్యాణానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లాకు కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పబ్బోజు విజేందర్, మెరుగు కృష్ణగౌడ్, పచ్చిమడ్ల స్వామిగౌడ్, బొంగు రాజేందర్‌రెడ్డి, బుడిగె గురువయ్యగౌడ్, అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఆత్కూరి జయరాములు, భీమనపల్లి కరుణాకర్, శ్రీకాంత్, బుడిగె రమేశ్‌గౌడ్, బొడిగం వంశీ, బూరుగు స్వామిగౌడ్ పాల్గొన్నారు.

బుగ్గరాజేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

నారాయణరావుపేట, మార్చి 3: మండల పరిధిలోని బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బాగున్న కరుణాకర్, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, ఈవో శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. బైబజార్ వేలంలో రూ.4,25,000, వారం రోజుల హుండీ ఆదాయం రూ. 2,43,748, టోకెన్ల ద్వారా రూ.2,77,372 మొత్తం రూ. 9,46,120 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.

రాష్ట్ర స్థాయి అర్చరీ పోటీల్లో రశ్మితారెడ్డికి బంగారు పథకం

సిద్దిపేట అర్బన్, మార్చి 3 : ఇంటర్ డిస్ట్రిక్ట్ అర్చరీ చాంపియన్ 2025 పోటీల్లో సిద్దిపేటకు చెందిన చిరుకోటి రశ్మితారెడ్డి వరుసగా రెండో సారి బంగారు పథకం సాధించింది. సంగారెడ్డి జిల్లా కొల్లాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అర్చరీ చాంపియన్ పోటీలో రశ్మితారెడ్డి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని కైవసం చేసుకుంది. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మితారెడ్డి మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన రశ్మితారెడ్డి ఈ నెల 20 నుంచి 29 వరకు ఏపీలోని గుంటూరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. ప్రతిభ కనబర్చిన రశ్మితారెడ్డిని నిర్వాహకులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. బంగారు పథకం సాధించిన రశ్మితారెడ్డిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అభినందించారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్థికసాయం అందజేస్తున్న ఆపన్నహస్తమిత్ర బృందం సభ్యులు

గజ్వేల్, మార్చి 3: ప్రజ్ఞాపూర్ రాజీవ్ పరిశ్రమలో కూలీగా పనిచేస్తున్న రిమ్మనగూడకు చెందిన మల్కగల్ల శివకుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతడిని రాజీవ్ మైత్రి అసోసియేషన్ సభ్యులు సోమవారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట స్వామి, రవికుమార్, శ్రీనివాస్‌రావు, వెంకటరామారావు పాల్గొన్నారు.

ఆపన్నహస్త మిత్రబృందం ఆధ్వర్యంలో...

గజ్వేల్ పట్టణం భారత్ నగర్‌కు చెందిన జక్క నితిన్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇంటికి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆపరేషన్ ఖర్చులు అధికంగా అవుతుండడంతో ఆపన్నహస్త మిత్ర బృందం సోమవారం రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. దవాఖానలో చికిత్స పొందుతున్న చేర్యాల మండలం కడవెరుగుకు చెందిన శ్రీరాములకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్యామ్‌ప్రసాద్,స్వామి, సాయి, రాజు, రాజేశం, కనకయ్య, బాల్‌నర్సు, రమేశ్ పాల్గొన్నారు.

మురుగు నీటిలో పుణ్యస్నానాలా?

మురుగునీటిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, మార్చి 3: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి చెందిన కోనేరులో ఉన్న మురుగు నీటిలో భక్తులు పుణ్యస్నానాలు చేసి అక్కడి నుంచి నేరుగా స్వామివారి దర్శనానికి వెళ్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ముత్యం నర్సింహులు గౌడ్, ఏర్పుల మహేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం మల్లన్న క్షేత్రంలోని కోనేరును బీఆర్ఎస్ నాయకుల బృందం సందర్శించి నీటిని పరిశీలించింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోనేరులోని నీటిని శుద్ధి చేసేందుకు యంత్రాన్ని ఆలయ అధికారులు కొనుగోలు చేశారన్నారు.ప్రస్తుతం నీటి శుద్ధి యంత్రం పనిచేయకపోవడంతో మురుగు నీటిలోనే భక్తులు పుణ్యస్నానాలు చేసి దర్శనానికి వెళ్తున్నారన్నారు. ఆలయ అధికారులు నీటి శుద్ధియంత్రానికి మరమ్మతులు చేసి భక్తులు స్వచ్ఛమైన నీటిలో పుణ్యస్నానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోనేరులో మురుగు నీటితో పాటు పరిసరాల్లో అపరిశుభ్రంగా దుస్తులు, ప్లాస్టిక్ వస్తువులు ఉంటున్నాయని, దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దుస్తులు మార్చుకునే గదుల్లో తీవ్ర దుర్వాసన రావడంతో వృద్ధులు, మహిళలు, పిల్లలు బయట ప్రదేశంలో బట్టలు మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోనేరు పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొండ శ్రీధర్, గొల్లపల్లి ఆంజనేయులు, చల్లా బాలయ్య పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కొనుగోళ్లు ప్రారంభించాలి

మార్కెట్ కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్, మార్చి 3: హుస్నాబాద్ పట్టణంలో నిర్మించిన రైతు బజార్ భవనంలో కూరగాయల కొనుగోళ్లు ప్రారంభించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి సోమవారం మార్కెట్ కార్యదర్శికి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. రూ.3కోట్లతో నిర్మించిన రైతు బజార్ భవనం రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా ఉంటుందని, దీనిని వినియోగంలోకి తేవడానికి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రైతులు పండించిన కూరగాయలను ఇందులో విక్రయించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జేరిపోతుల సునీత, ఏలూరి మల్లారెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

శ్రీకాంత్ రచించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

సిద్దిపేట టౌన్, మార్చి 3: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్‌కుమార్ ఆకాంక్షించారు. సిద్దిపేట ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ విద్యార్థుల కోసం రచించిన జువాలజీ మేడ్ ఈజీ అక్వాకల్చర్, జువాలజీ మేడ్ ఈజీ సెరికల్చర్ అనే రెండు పుస్తకాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్నేషనల్ స్థాయిలో రూపొందించిన రెండు పుస్తకాలను కళాశాల లైబ్రరీకి శ్రీకాంత్ అందజేయడం అభినందనీయమన్నారు. డిగ్రీ విద్యార్థులకు పుస్తకాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అంతకుముందు పుస్తక రచయిత డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంగా చదివి ఉద్యోగాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రతిష్ఠను దెబ్బ తీస్తున్న అధికార పార్టీ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న సత్తిరెడ్డి

చేర్యాల, మార్చి 3 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ ప్రతిష్ఠను అధికార పార్టీకి చెందిన నాయకులు దెబ్బతీస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాశివరాత్రి రోజు పెద్దపట్నం వద్ద పాలక మండలి సభ్యుడు ఒకరు చెప్పులతో కలియతిరిగాడని, అతన్ని నియమించిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని, కొమ్మూరి అండదండలతో ఆయన అలా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. కొమురవెల్లి మల్లన్న బుకింగ్ కార్యాలయాన్ని కాంగ్రెస్ కార్యాలయం చేశారని, అధికార పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు చెప్పిన వారికే అధికారులు పాసులు జారీ చేస్తున్నారని ఆరోపించారు. దేవాలయ అధికారుల వద్ద ఉండాల్సిన వాకిటాకీలు కాంగ్రెస్ కార్యకర్తల వద్ద ఉండటం ఏమిటని ప్రశ్నించారు, సమావేశంలో మండల కార్యదర్శి తాడూరు రవీందర్, నాయులు అత్తిని శారద, తాడూరు మల్లేశం, కానుగుల రాజు, కర్రోళ్ల ఎల్లయ్య, సార్ల యాదయ్య, మహేశ్ పాల్గొన్నారు.

నేడు హర్యానా గవర్నర్ రాక

చేర్యాల, మార్చి 3: కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి మంగళవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కొమురవెల్లికి రానున్నారు. ఉదయం 10:30 గంటలకు గవర్నర్ కొమురవెల్లి మల్లన్న ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు.12గంటలకు కొండపోచమ్మ ఆలయానికి చేరుకుని అక్కడ నిర్వహించే పూజా కార్యక్రమాల్లో గవర్నర్ పాల్గొననున్నారు.

మందుబాబులకు జరిమానా

చేర్యాల, మార్చి 3 : తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి రూ.3వేలు, ముగ్గురికి రూ. 2వేలు, 39 మందికి రూ.1000 చొప్పున చేర్యాల కోర్టు ఇన్‌చార్జి జడ్జి ఎ.కృష్ణతేజ జరిమానా విధించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తాగి వాహనాలు నడపడం నేరమని, అలాంటి వ్యక్తులకు కఠిన శిక్షలు ఉంటాయన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు.మోటార్ సైకిళ్లు నడిపేవారు తప్పకుండా హెల్మెట్, త్రీ, ఫోర్ విల్లర్ నడిపేవారు సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని పోలీసులకు సహకరించాలన్నారు.

ట్రాక్టర్ యజమానికి..

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 3: నంగునూరు మండలం ఖాతా వాగు నుంచి ధూళిమిట్ట మీదుగా మద్దూరు మండలంలోని నర్సాయపల్లికి ఖాతాకు చెందిన చందు అనే వ్యక్తి టీఎస్ 36జే 6703 నెంబర్ గల ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆర్ఐ రవీందర్ తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్‌కు తహసీల్దార్ మధుసూదన్ రూ.15వేల జరిమానా విధించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న చిన్ననాటి స్నేహితులు

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 3: చిన్ననాటి స్నేహితుడు మృతిచెందడంతో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన బుర్ర రామాంజనేయులు ఇటీవల మృతిచెందాడు. అతడి కుటుంబానికి అండగా నిలుద్దామని 1990-91టెన్త్ స్నేహితులు అనుకున్నారు. సోమవారం స్నేహితుడి కుటుంబీకులకు రూ. 54 వేలు అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు మల్లేశం, రవీందర్, కరుణాకర్, వీరేశలింగం, కొండస్వామి, ఈశ్వర్, పాల్గొన్నారు.

బార్ అండ్ రెస్టారెంట్‌లో మంటలు

చిమ్ని నుంచి వెలువడుతున్న మంటలు

చేర్యాల, మార్చి 3 : పట్టణంలోని వీరభద్ర థియేటర్ వద్ద గల ప్రవీణ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో సోమవారం అగ్నిప్రమాదం జరిగింది. బార్‌లోని వంటగది నుంచి పొగవెళ్లే చిమ్ని దగ్గర మంటలు చెలరేగడంతో పక్కన ఉన్న వైర్లు అంటుకుని షార్ట్ సర్క్యూట్‌తో పెద్దగా మంటలు వ్యాపించాయి.బార్ అండ్ రెస్టారెంట్‌లో మందు తాగడానికి వచ్చిన వ్యక్తులు మంటలను చూసి భయంతో బయటకు పరుగులు తీశారు. గమనించిన స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.

పోచమ్మ మృతి కలిచివేసింది

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జీడిపల్లి రాందెడ్డి

తొగుట, మార్చి 3: మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన బెజ్జనమైన కనకయ్య భార్య పోచమ్మ (35) ఆకస్మిక మృతి కలిచివేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాందెడ్డి అన్నారు.సోమవారం ఉదయం పోచమ్మ మృతిచెందగా ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనవంతు ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పులిగారి శివయ్య,రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బండారు స్వామిగౌడ్, నాయకులు తొగుట రాజిరెడ్డి, పిట్ల వెంకటయ్య, శ్రీనివాస్, నర్సింహులు, పరశురాములు, యూత్ అధ్యక్షుడు ఎంగలి నరేందర్, రాంబాబు, ఎర్రోళ్ల చంద్రం, పులిగారి లక్ష్మణ్,గణేశ్,కనకయ్య ఉన్నారు.

ముగిసిన గట్టుమల్లన్న బ్రహ్మోత్సవాలు

అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న భక్తులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 3: ధూళిమిట్ట మండలంలోని కొండాపూర్ గట్టు మల్లన్న ఆలయంలో ఫిబ్రవరి 26న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు సోమవారం తెల్లవారుజామున భక్తుల అగ్నిగుండ ప్రవేశంతో ముగిశాయి. ఉదయం అర్చకులు గెలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం రాత్రి గ్రామంలోని యాదవుల ఆధ్వర్యంలో పెద్ద పట్నం వేశారు. ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేశారు.

టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు

గుండారం ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

బెజ్జంకి, మార్చి 3: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రధానోపాధ్యాయురాలు నాగవేణి కోరారు. మండలంలోని గుండారం ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహులు, రాజమల్లు, అనిత, సంధ్యారాణి, శ్రీనివాస్, రేణుక, జగన్నాథ్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు తిరుపతిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

చిన్నగుండవెల్లి సబ్‌స్టేషన్‌ను సందర్శించిన సాయిబాబా తదితరులు

సిద్దిపేట, మార్చి 3: వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా నోడల్ ఆఫీసర్, టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సాయిబాబా అధికారులకు సూచించారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి సబ్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇవ్వడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్య లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ చంద్రమోహన్, టెక్నికల్ డీఈ శ్రీనాథ్, డీఈ రామచంద్రయ్య, ఏడీఈ కృష్ణమోహన్, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలి

సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో మనీలా

హుస్నాబాద్, మార్చి 3: విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచుకొని అందులో ప్రావీణ్యాన్ని సంపాదించి కొత్త ఆవిష్కరణలు చేయాలని మండల విద్యాధికారి బండారి మనీలా అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో జరిగిన సైన్స్ ఫెయిర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే సైన్స్ పట్ల ఇష్టాన్ని పెంచుకొని ఉన్నత చదువుల్లోనూ రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సుమారు 400 రకాల వినూత్న ప్రాజెక్టులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'గవ్వల ఆభరణాల' తయారీపై శిక్షణ

గవ్వల దర్శనాల తయారీలో శిక్షణ ఇస్తున్న దృశ్యం

హుస్నాబాద్, మార్చి 3: శ్రీరేణుకా ఎల్లమ్మతో పాటు అమ్మవార్ల జాతరలో వినియోగించే గవ్వల ఆభరణాల (గవ్వల దర్శనాలు) తయారీపై హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బాకాలనీలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. 15మందికి 35 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. వీటి తయారీని నేర్చుకున్న వారికి పలు జాతర్లలో ఉపాధి అవకాశాలు ఉంటాయని శిక్షణ గురువు గడ్డం రామస్వామి తెలిపారు. తెలంగాణ భా